ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 21.12.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు అస్సాంలోని నమ్రూప్‌లో 12 వేల కోట్ల రూపాయల ఎరువుల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు.

2. 2047 నాటికి వికసిత భారత్‌ను సాధించడంలో పౌర సేవల నాణ్యత కీలక పాత్ర పోషిస్తుందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.

3. వికసిత్ భారత్ G ram G బిల్లు రైతులకు, కార్మికులకు మాత్రమే కాకుండా గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

4. రాబోయే మూడు రోజులు పశ్చిమ హిమాలయ ప్రాంతంలో భారీ మంచు కురుస్తుందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

---------------------------

**MORN. PM-ASSAM VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు అస్సాంలోని నమ్రూప్‌లో 12 వేల కోట్ల రూపాయల అమ్మోనియా-యూరియా ఎరువుల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం బ్రహ్మపుత్ర నదిపై ఒక క్రూయిజ్ షిప్‌లో ప్రయాణిస్తూ, తన 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు చెందిన 25 మంది విద్యార్థులతో ముచ్చటిస్తారు. ఆ తర్వాత, అస్సాం ఉద్యమంలో అమరులైన 860 మంది జ్ఞాపకార్థం గౌహతిలోని పశ్చిమ

బోరాగావ్‌లో కొత్తగా నిర్మించిన 'స్వహిద్ స్మారక్ క్షేత్రం'ను సందర్శిస్తారు. నిన్న ప్రధానమంత్రి గౌహతిలోని లోకప్రియ గోపీనాథ్ బర్దోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యాధునిక టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. విమానాశ్రయంలో మాజీ అస్సాం ముఖ్యమంత్రి గోపీనాథ్ బర్దోలోయ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ... అస్సాం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గత 11 సంవత్సరాలలో రాష్ట్రంలో పలు భారీ చారిత్రాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రారంభించామని చెప్పారు.

**S/B PM MODI**

**NSD**

---------------------------

**PREZ - HYD**

ఆధునిక విద్యకు నైతిక విలువలను జోడించినప్పుడే వికసిత్ భారత్ సాధ్యమవుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. నిన్న హైదరాబాద్ గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నిర్వహించిన "టైమ్‌లెస్ విజ్డమ్ ఆఫ్ భారత్ – శాంతి, ప్రగతికి మార్గం" అనే జాతీయ సదస్సును ప్రారంభించిన సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడారు. బ్రహ్మకుమారీలు వంటి ఆధ్యాత్మిక సంస్థలు వేగంగా మారుతున్న, అనిశ్చితితో నిండిన కాలంలో సామాజిక సామరస్యం, నైతిక నాయకత్వం, అంతర్గత ధైర్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముర్ము అన్నారు.

**BYTE - PRESIDENT**

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత నైపుణ్యాలు, పరిజ్ఞానం మాత్రమే కాకుండా, వారి నిజాయితీ, లక్ష్యాలపై ఆధారపడి ఉంటుందని ముర్ము అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి బ్రహ్మకుమారీల రాష్ట్రవ్యాప్త సేవా కార్యక్రమాలు, ప్రాజెక్టులు ప్రారంభించారు.

**NSD**

---------------------------

**VICE-PRESIDENT-PSC**

2047 నాటికి వికసిత భారత్‌ను సాధించడంలో పౌర సేవల నాణ్యత కీలక పాత్ర పోషిస్తుందని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల సదస్సు ముగింపు సమావేశంలో మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి... దేశం వికసిత భారత్ 2047 లక్ష్యం వైపు పయనిస్తున్నందున, పరిపాలన, సంస్థలను నడిపే వ్యక్తులు ప్రధాన పాత్ర పోషిస్తారని అన్నారు. ఉపాధి కల్పనలో వినూత్న విధానాలను అన్వేషించాలని ఉపరాష్ట్రపతి పీఎస్‌సీలకు పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఈ రోజు హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతి వనంలో జరిగే హార్ట్ ఫుల్‌నెస్ ధ్యాన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు.

**NSD**

---------------------------

**MORN. SHIVRAJ- AWARDS ADDRESS**

వికసిత్ భారత్ గ్రామ్ జి బిల్లు రైతులకు, కార్మికులకు మాత్రమే కాకుండా గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా దోహదపడుతుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన చౌదరి చరణ్ సింగ్ అవార్డుల ప్రదానోత్సవంలో ప్రసంగిస్తూ మంత్రి... పటిష్టమైన వ్యవస్థను నిర్మించడానికి, రాబోయే బడ్జెట్ సంవత్సరానికి వ్యవసాయ రంగంలో సూచనలను మంత్రిత్వ శాఖ ఆహ్వానిస్తోందని అన్నారు. పథకాలను సమర్థవంతంగా రూపొందించడానికి రైతులు, నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తల కోసం చింతన్ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు చౌహాన్ చెప్పారు.

**S/B-SHIVRAJ SINGH CHOUHAN**

**NSD**

---------------------------

**WORLD MEDITATION DAY**

రెండవ ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ గత సంవత్సరం డిసెంబర్ 21ని 'ప్రపంచ ధ్యాన దినోత్సవం'గా ప్రకటించింది. ఇలా

ఉండగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో జరిగిన "ప్రపంచ శాంతి, సామరస్యం కోసం ధ్యానం" కార్యక్రమంలో భారతీయ ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ రవిశంకర్ - ఆధ్వర్యంలో ధ్యాన కార్యక్రమం జరిగింది. ప్రపంచవ్యాప్త దౌత్యవేత్తలు, ఐక్యరాజ్యసమితి అధికారులు, యోగా నాయకులు ఈ ధ్యాన సాధనలో పాల్గొన్నారు.

**NSD**

----------------------------

**VAISHNAV - ELECTRONICS**

భారతదేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఎనిమిది నెలల్లోనే 31 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఒక ఆంగ్ల దినపత్రిక కథనాన్ని సామాజిక మాధ్యమంలో పంచుకుంటూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో  భారత్ మొదటి 30 ఎగుమతి వస్తువులలో ఎలెక్ట్రానిక్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ రంగం 38 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ  వృద్ధి ఉద్యోగాల సృష్టికి, నైపుణ్యాభివృద్ధికి, సాంకేతిక బదిలీకి ప్రధాన చోదక శక్తిగా మారుతోందని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**REV.  EVE. IMD-WEATHER**

రాబోయే మూడు రోజులు పశ్చిమ హిమాలయ ప్రాంతంలో భారీ మంచు కురుస్తుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. జమ్మూ-కాశ్మీర్, లడఖ్‌లోని కొన్ని ప్రాంతాలలో రేపు హిమపాతం ఉంటుందని IMD తెలిపింది. తూర్పు ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, బీహార్‌లలో చలిగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. ఢిల్లీ, ఉత్తరాఖండ్, హర్యానా, చండీగఢ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఈరోజు దట్టమైన పొగమంచు అలుముకుటుందని తెలిపింది.

**NSD**

---------------------------

**MUMBAI - GLOBAL TRADE**

ముంబైలో నిన్న జరిగిన ప్రపంచ హిందూ ఆర్థిక వేదిక 2025 లో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ.. 'వసుధైక కుటుంబకం' అనేది భారతదేశ నాగరికత తత్వమని, దీనిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ నాయకత్వ మార్గదర్శక సూత్రంగా స్వీకరించారని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజల సహకారంతో రానున్న రెండున్నర సంవత్సరాలలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని అన్నారు.

**NSD**

---------------------------

**REV. INDIA SQUAD-ICC T20 WORLD CUP:**

త్వరలో జరగనున్న ICC T20 వరల్డ్ కప్ క్రికెట్ పోటీకి భారత క్రికెట్ నియంత్రణ బోర్డ్ (BCCI) నిన్న భారత జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యుల ఈ జట్టుకు సూర్యకుమార యాదవ్ నేతృత్వం వహిస్తారు. ఫిట్ నెస్ సమస్యల కారణంగా వైస్ కెప్టెన్ శుభ్ మన్ గిల్ ను తొలగించారు.

**NSD**

---------------------------

**MK** **MP-I**

**21.12.2025**

**MORN. PM-ASSAM VISIT**

Prime Minister Narendra Modi will perform Bhumi Pujan of the 12,000 crore rupees Ammonia-Urea fertiliser project at Namrup in Assam today. He will also address a public meeting at Namrup. On the second day visit of the state, Mr Modi will also interact with 25 students of schools in his programme Pariksha Pe Charcha while sailing on the Brahmaputra river abroad a cruise ship. After that the Prime Minister will visit the newly constructed Swahid Smarak Kshetra, at Pachim Boragaon, Guwahati, built in memory of 860 martyrs of Assam Movement.

Yesterday the Prime Minister inaugurated the state-of-the-art New

Terminal Building at Lokapriya Gopinath Bardoloi International Airport in Guwahati. He also unveiled the statue of former Assam Chief Minister Gopinath Bardoloi at the Airport. Spread over nearly 1.4 lakh square metres, the New Terminal Building is designed to handle up to 1.3 crore passengers annually. Addressing a huge public meeting outside the new Terminal building, Mr Modi said that Union Government is committed for the development of Assam. He said that during the last 11 years, several mega historic infrastructure projects initiated and completed in the state.**<><><>**

**Cb/AMINUL HAQUE JWADDER/0356HRS.**

**MK::CR MP-I 21.12.2025**
**VICE-PRESIDENT-PSC**

Vice President C P Radhakrishnan has said the quality of civil services will play a decisive role in attaining Vikasit Bharat by 2047 and implementation of national priorities depend on the quality of administrators. Addressing the valedictory session of the two-day Conference of Chairpersons of state Public Service Commissions (PSCs) in Hyderabad last evening, Mr Radhakrishnan said as the country marching towards the vision of Viksit Bharat@2047, the quality of governance and the quality of people who run institutions will be decisive.

Showing an example of UPSC’s Pratibha Setu, the vice President exhorted the PSCs to explore innovative approaches to talent mapping and employability to match the right talent with the right roles. He also suggested that PSCs explore fair and structured assessments of behavioural and ethical competencies alongside knowledge-based tests.

Telangana Deputy Chief Minister M Bhatti Vikramarka emphasised the need for a mandatory annual calendar in conducting examinations and the importance of adhering to it.

Meanwhile, the Vice President will take part in the Heartfulness meditation event to be held later this morning at Kanha Shanti Vanam near Hyderabad on the occasion of the World Meditation Day.

**M S LAKSHMI/ HYDERABAD/ MAIL/ 0526HRS**

**MK** **MP-I**
**21.12.2025**

**MORN. SHIVRAJ- AWARDS ADDRESS**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan said that the Viksit Bharat G RAM G Bill is not only beneficial for farmers and workers but also connected to the development of villages in every aspect. He said this while addressing the Chaudhary Charan Singh Awards 2025 in New Delhi yesterday. He also informed that the Ministry is inviting suggestions in the agriculture sector for the upcoming budget 2026-27 to build a resilient system. Mr Chouhan highlighted the establishment of Chintan Shivir to bring together farmers, experts and agri scientists for the formulation of schemes effectively.

**S/B-SHIVRAJ SINGH CHOUHAN**
**(https://x.com/OfficeofSSC/status/2002336204583489602?s=20 )**

**<><>CB/DRISHTI/0430HRS**

**MK** **MP-II**
**21.12.2025**

**WORLD MEDITATION DAY**

Second World Meditation Day is being observed today. The United Nations General Assembly proclaimed 21st of December as the 'World Meditation Day' last year. The date was chosen to coincide with the winter solstice in the Northern Hemisphere, which symbolizes introspection and inner calm.

Meanwhile, Indian spiritual guru Sri Sri Ravi Shankar led a guided meditation session during the "Meditation for Global Peace and Harmony" event at United Nations Headquarters in New York. Recalling Lord Krishna's teaching to Arjuna on meditation yoga in the battlefield, he said that humans are not in less of a warfield today, as various issues in the society is not short of any war. Giving an example of Lord Krishna's lessons, he said that in Ukraine, 8,000 soldiers who had to be there as fighters were feeling darkness and despair, but they meditated and found peace.

Diplomats from around the world, UN officials, and yoga leaders

joined him in a meditation practice aimed at bringing peace within and to the world at large. The observance was organised by India, Andorra, Mexico, Nepal, and Sri Lanka, who sponsored the General Assembly resolution last year designating the Winter Solstice December 21, as World Meditation Day.

**CHIRAG/CB/NET/0530HRS**

**GAURAV EP I 20.12.25**

**REV. EVE. IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast snowfall over Western Himalayan region for the next three days. IMD said that heavy snowfall is expected at isolated places over Jammu - Kashmir and Ladakh tomorrow. The Met Department has issued an orange alert for Cold wave conditions to prevail over East Uttar Pradesh, Jharkhand and Bihar till tomorrow. The weather agency has also said that dense to very dense fog conditions are likely to prevail over Delhi, Uttarakhand, Haryana, Chandigarh, West Uttar Pradesh, north Madhya Pradesh and Bihar for tomorrow. Meanwhile, the air quality in Delhi-NCR continues to remain in the **Severe** category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 405 as of 7 PM today.

**<><>ISHANI/PRIYA/ADITYA/1939 HRS**